జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ, డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

ఆదివారం | 14-12-2025 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 537 పేజీలు: 4 వెల : రూ.7



## రెవెన్యూలో సంస్కరణలు తెచ్చింది..
# వైసీపీ ప్రభుత్వమే!

* ✳ 2019 వరకూ చంద్రబాబు ఏం చేశారు?
* ✳ పేదల భూములను 22ఏలో పెట్టింది.. మీరు కాదా?
* ✳ ఈ ఏడాదిలో ప్రజలకు ఏం మేలు చేశారో చెప్పాలి
* ✳ మేం పేదలకు న్యాయం చేస్తే.. మీరు అన్యాయం చేశారు
* ✳ మంచి చేసింది మేం.. చెప్పుకుంటుంది మీరు
* ✳ భూముల రీసర్వే చేసింది జగన్ ప్రభుత్వమే
* ✳ రెవెన్యూ కార్యాలయాలన్నీ.. కూటమి ఎమ్మెల్యేల చేతుల్లోనే
* ✳ మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు

**శ్రీకాకుళం, డిసెంబర్ 13 (వార్త):** రెవెన్యూ వ్యవస్థలో సంస్కరణలు చేసింది వైసీపీ ప్రభుత్వమేనని మాజీ మంత్రి, వైసీపీ నేత ధర్మాన ప్రసాదరావు అన్నారు. సీఎంగా చంద్రబాబు ఉన్న హయాంలోనే పేదల భూములను 22ఏలో పెట్టి గందరగోళం సృష్టించారని విమర్శించారు. చంద్రబాబు ప్రజలకు చేసిందేమీలేదని, పేదల భూములు లాక్కొని ధనవంతులకు ఇచ్చారని ఆరోపించారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 2019లో జగన్ ప్రభుత్వం వచ్చే వరకు పేదల భూములకు ఎవరూ ఎలాంటి సంస్కరణలు తేలేదన్నారు. ఏది ఎవరి భూమి అనేది గుర్తించలేని పరిస్థితి ఉండేదన్నారు. దశాబ్దాల తరబడి ఉన్న భూములను కారు చౌకగా అమ్మేసిన పరిస్థితి ఉండేదన్నారు. 2019లో వచ్చిన జగన్ ప్రభుత్వం పెద్ద ఎత్తున రెవెన్యూ సంస్కరణలు తెచ్చిందన్నారు. 2012కి ముందు ఉన్నవారికి చుక్కల భూమి పట్టాలు ఇవ్వటం జరిగిందని, దీని వల్ల పేదలకు భూ హక్కులు వచ్చాయన్నారు. 1952 తర్వాత మళ్ళీ 2019లో జగన్ భూ సంస్కరణలు తెచ్చారు. భూ సంస్కరణల కోసం తమిళనాడు, కర్ణాటక వెళ్ళి స్టడీ చేశామన్నారు. ఏడాదిన్నర అయింది. దాన్ని మీరు ఆపారు. జగన్ తప్ప భూముల విషయంలో బీదలకు అనుకూలంగా చంద్రబాబు ఒక్క నిర్ణయం అయిన చేయగలిగారా? అని ప్రశ్నించారు. చంద్రబాబు ఇతరుల వద్ద భూములు లాక్కొని ధనవంతులకు ఇచ్చారన్నారు. వైఎస్ జగన్ తెచ్చిన సంస్కరణలు అన్ని పేదలకు మేలు చేశాయి. వాటిని మభ్యపెట్టి ఎన్నికల్లో మీరు లబ్ధి పొందారని ఎద్దేవా చేశారు. చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు భూములు అన్ని 22ఏలో పెట్టి గందరగోళానికి గురి చేశారని, మేము వాటిని సరిచేద్దాం అంటే కేసులు పెట్టి అధికారులను ఎంత భయపెట్టారో అందరికీ తెలుసన్నారు. ప్రస్తుతం రెవెన్యూ కార్యాలయాలు ఎమ్మెల్యేల చేతుల్లోకి వెళ్లిపోయాయన్నారు. పేదల భూములను ఆక్రమించుకోవడమే పనిగా కూటమి ఎమ్మెల్యేలు ముందుకుసాగుతున్నారని ధర్మాన విమర్శించారు.

## కోటి సంతకాల ఉద్యమానికి
# అనూహ్య స్పందన

* ✳ 15న జిల్లా స్థాయిలో భారీ ర్యాలీ
* ✳ వైసీపీ జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్



**శ్రీకాకుళం, డిసెంబర్ 13(వార్త):** ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పార్టీ చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి అన్ని నియోజకవర్గాల్లో ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని వైసీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ తెలిపారు. శ్రీకాకుళం టౌన్ హాల్ క్లబ్‌లో శనివారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో ఆయా నియోజక వర్గాల్లో సేకరించిన సంతకాలను ఈ నెల 10న జిల్లా పార్టీ కార్యాలయాలకు తరలించే ప్రక్రియతో ప్రజల మనోగతం మరోసారి స్పష్టమైందన్నారు. పార్టీ అన్ని విభాగాలతో ఈనెల 15న జిల్లా స్థాయిలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా మరోసారి గళం విప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అన్ని వర్గాలకు భాగస్వామ్యం కల్పిస్తున్నామని, చరిత్రలో నిలిచిపోయేలా సంతకాల సేకరణ చేపట్టిన పార్టీ శ్రేణులను పార్టీ అధినేత వైఎస్ జగన్ ప్రత్యేకంగా అభినందించారని చెప్పారు. చంద్రబాబు అప్రజాస్వామిక నిర్ణయాలకు ఇంతకుమించిన రెఫరెండం అక్కర్లేదన్నారు. ఈ నెల 18వ తేదీ. సాయంత్రం వైఎస్ జగన్.. పార్టీ ముఖ్య నేతలతో కలిసి గవర్నర్‌కు ఈ కోటి సంతకాల ప్రతులను అందజేస్తారని చెప్పారు. చంద్రబాబు ప్రభుత్వం తన నిర్ణయాన్ని పునఃసమీక్షించుకునేలా పార్టీ ఒత్తిడి ఉంటుందని చెప్పారు. వైసీపీ ప్రజాపక్షంగానే పోరాడుతుందని కృష్ణదాస్ అన్నారు.

## గత ప్రభుత్వంలో విధ్వంసం తప్ప..
# అభివృద్ధే లేదు

* ✳ అన్ని వ్యవస్థలను నాశనం చేసింది
* ✳ ప్రస్తుతం రాష్ట్రంలో పాలనను గాడిలో పెడుతున్నాం
* ✳ ప్రజలకు అభివృద్ధితో పాటు సంక్షేమం ఇస్తున్నాం
* ✳ భూములు కబ్జా కాకుండా చూస్తాం
* ✳ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**టెక్కలి, డిసెంబర్ 13(వార్త):** గత వైసీపీ ప్రభుత్వం మొత్తం వ్యవస్థల్ని నాశనం చేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్లు విధ్వంసం తప్ప అభివృద్ధి అనేది లేదని, 2019 నుంచి ఆగిన అభివృద్ధిని మా ప్రభుత్వం మళ్లీ అన్ని వ్యవస్థలను చక్కదిద్దుతూ గాడిలో పెడుతోందని పేర్కొన్నారు. ఒకపక్క అభివృద్ధితో పాటు మరోపక్క ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. శనివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో టెక్కలిలో తాను రక్షించిన వందలాది కోట్ల సొసైటీ భూములను రికార్డులు తారుమారు చేసి కబ్జా చేశారని మంత్రి ఆరోపించారు. దీనిపై తాము సుప్రీంకోర్టు వరకైనా వెళ్లి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఆ భూములు ఎవరైతే కొనుగోలు చేస్తారో నష్టపోయేది వారేనన్నారు. టెక్కలిలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుంటామని ఆయన తేల్చిచెప్పారు. ప్రజల వద్దకే పాలనను పరిచయం చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకే దక్కుతుందని కొనియాడారు. సచివాలయ వ్యవస్థలో సీఎం చంద్రబాబు నాయుడు సమగ్ర మార్పులు తీసుకొస్తున్నారని తెలిపారు. పేద, గ్రామీణ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. అలాగే, పేదల ఆకలి బాధలను తీర్చే మహత్తర లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అన్న క్యాంటీన్లు సామాజిక భద్రతకు ప్రతీకగా నిలుస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. నిర్మాణంలో ఉన్న అన్న క్యాంటీన్ పనుల నాణ్యతను స్వయంగా పరిశీలించి, ప్రజలకు నాణ్యమైన సౌకర్యాలు అందేలా ప్రతి దశలో శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవో ఎం.కృష్ణమూర్తి, ఏఎంసీ చైర్మన్ బగాది శేషగిరితో పాటు అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేకాట శిబిరంపై పోలీసుల దాడి

**నరసన్నపేట,డిసెంబర్13(వార్త):** నరసన్నపేట మండలం జమ్మూ పంచాయతీ పరిధిలోని ఓ రైస్ మిల్లువద్ద శనివారం పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు దాడిచేశారు. ఈ దాడిలో ఆరుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై శేఖర్ బాబు తెలిపారు. వారి నుంచి రూ.14,910ల నగదును స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ ఎస్సై ఎస్. శ్రీనివాసరావు మాట్లాడుతూ పేకాట వంటి చట్టవిరుద్ధ పనుల్లో పాల్గొనేవారిపై కేసులు నమోదు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలపై సమాచారం అందించిన ప్రజల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# సంక్రాంతి నాటికి రోడ్ల పనులు పూర్తి చేయాలి

* ✳ జిల్లా రూ.82 కోట్ల విలువ గల 28 పనులు మంజూరు
* ✳ నాణ్యత పరిశీలించిన తర్వాతే బిల్లులు
* ✳ అధికారులకు ప్రిన్సిపల్ సెక్రెటరీ కృష్ణబాబు ఆదేశం




**శ్రీకాకుళం, డిసెంబర్ 13 (వార్త):** సంక్రాంతి పండుగ నాటికి జిల్లాలోని రహదారులన్నింటినీ గుంతలు లేని రోడ్లుగా మార్చాలని, మంజూరైన పనులన్నింటినీ త్వరితగతిన పూర్తి చేయాలని రోడ్లు, భవనాల శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ కృష్ణబాబు అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. శనివారం కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్‌తో కలిసి ఆర్అండ్‌బి అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లాలో రూ.82 కోట్ల విలువ గల 28 పనులు మంజూరయ్యాయని, ముఖ్యమంత్రి ఆదేశానుసారం ఈ పనుల్లో నాణ్యతా ప్రమాణాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. నాణ్యతను పరిశీలించిన తర్వాతే ప్రతినెలా బిల్లులు మంజూరు చేయడం జరుగుతుందని కాంట్రాక్టర్లకు హామీ ఇచ్చారు. పనులు వేగవంతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా నీరు నిలిచే సమస్య ఉన్న రోడ్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించి, పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. సమీకృత కలెక్టరేట్ కార్యాలయ నిర్మాణాన్ని కూడా పరిశీలించిన ఆయన, దాని పనులను కూడా వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. వర్షాలు, ఇతర సమస్యల వల్ల రోడ్లపై నీరు నిలిచిపోవడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, శాశ్వత ప్రాతిపదికన పరిష్కారాలను చూపాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ. పి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మండల సర్వసభ్య సమావేశంలో..
# తోపులాట

* ✳ అధికారుల ముందు ఇరు పార్టీల సభ్యుల వాగ్వాదం
* ✳ గందరగోళం నడుమ సభ
* ✳ పరిష్కారం లేని సమావేశాలు ఎందుకని సభ్యులు ధ్వజం
* ✳ నిధులు మంజూరయ్యాయి.. పనులు చేసేదెప్పుడన్న సభ్యులు






**హిరమండలం/ఎల్ఎన్‌పేట, డిసెంబర్13 (వార్త):** హిరమండలం మండల సర్వసభ్య సమావేశం.. అధికారుల ముందు ఇరు పార్టీల సభ్యులు వాగ్వాదం, తోపులాట మధ్య సాగింది. ఎవరేం మాట్లాడుతున్నారో అర్థం కాలేదు. అరుపులు, కేకలతో దద్దరిల్లింది. గందరగోళం మధ్య సమావేశం జరగ్గా, అధికారులు మాత్రం మౌనవ్రతం పాటించారు. శనివారం ఎంపీపీ తూలుగు మేనక అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక్కొక్క శాఖ పనితీరుపై వివరిస్తుండగా ముందుగా గృహనిర్మాణ శాఖ అధికారి సభ్యులకు వివరిస్తుండగా పలువురు సర్పంచ్‌లు అడ్డుపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో నిర్మించుకున్న ఇళ్లకు కొంత బిల్లులు మంజూరు చేశారని, పెండింగ్ ఉన్న బిల్లులు ఇప్పుడైనా ఇస్తారా అని ప్రశ్నించారు. దీనికి మరికొందరు సభ్యులు కలుగజేసుకుని అధికారులను ప్రశ్నించడానికి మీరెవరని నిలదీశారు. దీంతో ఇరువర్గాలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకున్నారు. చివరికి అది తోపులాట వరకూ వెళ్లింది. అక్కడ ఉన్న ఫోలీస్ సిబ్బంది. పలువురు సభ్యులు వారిని నచ్చజెప్పడంతో గొడవ సద్దుమణిగింది. జడ్పీటీసీ పొగిరి బుచ్చిబాబు మాట్లాడుతూ మండల పరిధిలో ఏడు పంచాయితీ కార్యాలయాలకు భవనాలు నిర్మించాల్సి ఉందని ఇటీవల ఎన్నో పర్యాయాలు జిల్లా కలెక్టరుకు, మండల సమావేశాలలో గ్రీవెన్స్‌లలో ధరఖాస్తు చేసుకున్నప్పటికీ నేటికి సంబంధిత అధికారులు స్థలాలు లేవని ఏదో ఒక షాక్‌లు చెబుతూ కాలం గడుపుతున్నారన్నారు. రబీ పంటకు నీరు విడుదల చేయాలని పలువురు సభ్యులు వంశధార అధికారులను కోరగా వరి పంటకు అయితే నీరు అందజేయలేమని తేల్చి చెప్పేశారు. అయితే ఈవిషయాన్ని రైతులకు మీరే చెప్పాలని సభ్యులు అన్నారు. కొన్ని పాఠశాలలో నాడు-నేడు పనులలో అవకతవకలు జరిగాయని వాటిపై దర్యాప్తు చేపట్టాలని పలువురు సభ్యులు కోరారు. సమావేశంలో పలువురు అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

## వేటకి వెళ్లిన మత్స్యకారుడు మృతి

**సంతబొమ్మాళి, డిసెంబర్ 13 (వార్త):** భావనపాడు గ్రామానికి చెందిన కొమర రాజయ్య (63) అనే మత్స్యకారుడు శనివారం సముద్రపు వేటకు వెళ్లి మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే రాజయ్య చేపల వేట కోసం సముద్రపు ఒడ్డున వెళ్లి అక్కడ కర్రను పాతి దానికి ఒకవైపు వలను కట్టి మిగిలిన వలను కట్టడానికి సముద్రపు లోపలకి నడుచుకుంటూ వెళ్లాడు. సముద్రపు లోపల వల కడుతున్న సమయంలో పెద్దపెద్ద కెరటాలు రావడంతో ఆ వలలో మత్స్యకారుడు రాజయ్య చిక్కుకొని మునిగిపోయాడు. ఇది చూసిన మత్స్యకారులు రాజయ్యను కాపాడే లోపే మృతి చెందడంతో మృతదేహాన్ని ఒడ్డుకి చేర్చారు. మృతదేహాన్ని నౌపడ ఎస్సై నారాయణస్వామి పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం టెక్కలి ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



# డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్‌కు కృషి

**ఇచ్ఛాపురం, డిసెంబరు 13(వార్త):** మాదక ద్రవ్యాలు లేని ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సబ్ డివిజన్ ఈగల్ బృందం ఇచ్ఛాపురం ప్రభుత్వ ప్రతినిధి ఎన్. సంతోష్ బాబుకోరారు. జూనియర్ కళాశాల (బాలికలు) లోశనివారం ఈగర్ క్లబ్ ఆధ్వర్యంలోచ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈగల్ క్లబ్ సమన్వయకర్త నట్ట బాపూజీ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఏడాది అతం వరకు ఆంధ్రప్రదేశలో 15,000 ఎకరాల్లో గంజాయి సాగవుతుండగా ఈ ఈగల్ క్లబ్ ఆధ్వర్యంలు ప్రభుత్వ పకడందీగా చేపట్టిన చర్యలు కారణంగా పూర్తిగా నిర్మూలించాకున్నారు. సమావేశంలో ప్రిన్సిపాల్ నవ్యశ్రీ ఎజి.ఎమ్ ఒ ప్రియా సుధాకర్, ఎన్. ఎస్.ఎస్. పి.ఒ. రజనీమమారి, సహాయసమన్వ కర్త జనార్ధ మారావు,, కానిస్టేబుల్ లక్ష్మీ,వృత్తి విద్య అద్యాపకులు శాంతిశ్రీ, లత తదితరులు పాల్గొన్నారు.




# జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ జల సిరి

**పలాస, డిసెంబరు 13(వార్త):** జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి అందించడమే పలాస ఎమ్మెల్యే శిరీష విజన్ అని, ఎమ్మెల్యే ఆదేశాలతో వేగవంతమైన 'జల్ జీవన్' పనులు. పల్లివూరు పంచాయతీలోని 7 గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణానికి శనివారం స్థల పరిశీలన చేశారు. పలాస నియోజకవర్గ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వజ్రపుకొత్తూరు మండలం పల్లివూరు పంచాయతీ పరిధిలో 'జల్ జీవన్ మిషన్' పనులను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో ఓవర్ హెడ్ ట్యాంక్ (ఓహెచ్ టి) నిర్మాణానికి అనువైన స్థలాలను గుర్తించేందుకు రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ పుచ్చ ఈశ్వరరావు, వజ్రపుకొత్తూరు మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి కర్ని రమణ, వజ్రపుకొత్తూరు మండల టీడీపీ నేతల ఆధ్వర్యంలో ప్రత్యేక పరిశీలన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల నాయకులు మాట్లాడుతూ ప్రతి ఇంటికి కుళాయి ద్వారా నీటిని అందించాలన్న ఎమ్మెల్యే గౌతు శిరీషమ్మ ఆశయానికి అనుగుణంగా పనులు జరుగుతున్నాయని తెలిపారు. నేడు బెజ్జివాణి పేట, దుక్క వాని పేట, మురిపింటి వాని పేట, చిన్న పల్లివూరు, సైని వానిపేట, దున్నవాని పేట, సెగిడిపేట గ్రామాలను సందర్శించి, ఆయా గ్రామాల పెద్దలతో సమావేశమై చర్చించారు. ట్యాంకుల నిర్మాణానికి అవసరమైన స్థల సేక రణపై ఏకాభిప్రాయానికి వచ్చారు. గ్రామాల్లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా అడుగులు వేస్తున్నామని, గ్రామస్తులు, పెద్దలు ఇందుకు పూర్తి సహకారం అందిస్తున్నారని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, ఆయా గ్రామాల పెద్దలు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్లు

### -మంత్రి అచ్చెన్న -అన్న క్యాంటీన్ పనుల పరిశీలన



**టెక్కలి, డిసెంబరు 13(వార్త):** రాష్ట్రంలో పేదల ఆకలి బాధలను తీర్చే మహత్తర లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న అన్న క్యాంటీన్లు సామాజిక భద్రతకు ప్రతీకగా నిలుస్తున్నాయని గౌరవ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. టెక్కలి లో నిర్మాణం చేపడుతున్న అన్న క్యాంటీన్ నిర్మాణ పనుల నాణ్యతను మంత్రి స్వయంగా పరిశీలించి, ప్రజలకు నాణ్యమైన సౌకర్యాలు అందేలా ప్రతి దశలో శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు. నిరుపేదలు, రోజువారీ కూలీలు, కార్మికులు తక్కువ ధరకే పోషకాహారం పొందే విధంగా అన్న క్యాంటీన్లు కీలక భూమిక పోషిస్తున్నాయని తెలిపారు. పేదల ఆకలి తీరడమే ప్రభుత్వ ప్రథమ కర్తవ్యమని, సంక్షేమం,స్వాభిమానాన్ని కలిపే కార్యక్రమంగా అన్న క్యాంటీన్లు రాష్ట్రంలో కొత్త ఆశలను వెలిగిస్తున్నాయని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. కార్యక్రమంలో అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ పోటీలకు శిక్షణా శిబిరం ప్రారంభం



**పలాస, డిసెంబరు 13 (వార్త):** పలాస ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జాతీయ టెన్నికాయిట్ పోటీలకు శిక్షణా శిబిరం శనివారం ప్రారంభమైంది. ఈ శిబిరంలో వివిధ జిల్లాల నుంచి ఐదుగురు బాలురు, ఐదుగురు బాలికలు ఉన్నారు. మరో ఇద్దరు రావాల్సి ఉంది. కాగా ఈనెల 22నుంచి కేరళలో జాతీయ పోటీలు జరగనున్నాయి.రాష్ట్ర టెన్నికాయిట్ సంఘ ఉపాధ్యక్షుడు పి.తవిటయ్య ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ శిబిర ప్రారంభంలో జిల్లా సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మల్లా సంతోష్ కుమార్, ఎస్.వి.జోగారావు, ప్రధానోపాధ్యాయుడు పి.రవికుమార్, శిక్షకుడు ఎమ్.దామోదర్ పాల్గొన్నారు.

## గెడ్డవూరు యువకుడు 'చందు' ఔదార్యం

**మందస, డిసెంబరు 13(వార్త):** గెడ్డవూరు గ్రామానికి చెందిన యువకుడు వంకా చందు ఔదార్యం చూపారు. 23ఏళ్ల వయస్సులో నాలుగు సార్లు రక్తదానం చేశారు. మందస మండలంలోని దున్నవూరు పంచాయతీ గెడ్డవూరు గ్రామానికి చెందిన చందు ఐదోసారి రక్తదానం చేసి, పందిరి లక్ష్మి అనే మహిళను ఆదుకున్నారు. ఆమె కిడ్నీ వ్యాధితో బాధపడుతుండడంతో విషయం తెలుసుకొని చందు నేను ఉన్నానంటూ అత్యవసర పరిస్థితిలో బ్లడ్ కావలసివస్తే నేను ఇస్తానంటూ రక్తదానం చేశారు. ఇలాంటి వ్యక్తులు మన చుట్టూ ఉండటం మన అదృష్టంగా భావించాలని, సమస్య చూసి తప్పించుకొని తిరిగే బంధువులు కంటే 100 రెట్లు ఆయన గొప్పవాడని, తమ కుటుంబానికి గొప్ప సహాయం చేసిన చందుకు గొరకల పాపారావుతో పాటు ఆయన కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## ప్రశాంతంగా జవహర్ నవోదయ పరీక్షలు



**మందస, డిసెంబరు 13(వార్త):** మందస మండలంలో జవహర్ నవోదయ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని మందస మండల విద్యాశాఖాధికారి మర్రిపాటి లక్ష్మణరావు చెప్పారు. జవహర్ నవోదయ విద్యాలయం కేంద్ర స్థాయిలో ఆరో తరగతి ప్రవేశానికి 5వతరగతి విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మందస పిటిలో పరీక్ష రాసే విద్యార్థులు 288మంది విద్యార్థులకు 25మంది విద్యార్థులు ఆబ్సెంట్ అయ్యారు. ఏపీ గురుకుల బాలికల విద్యాలయం(ఆర్కేపురం)లో 236విద్యార్థులకు 11మంది విద్యార్థులు ఆబ్సెంట్ అయ్యారన్నారు. మండలంలో మొత్తం రెండు పరీక్షా కేంద్రాలలో 515మంది విద్యార్థులకు 36మంది విద్యార్థులు హాజరు కాలేదని మందస మండల విద్యాశాఖాదికారి మర్రిపాటి లక్ష్మణరావు తెలిపారు. పరీక్షా కేంద్రంనకు ముఖ్య పరీక్షల నిర్వాహణాధికార్లు అయిన మక్క శ్రీనివాసరావు, కె. రమణమూర్తి, డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ లకినేని సాంబమూర్తి, మల్లికార్జునరావు, ఇన్విజిలేటర్స్ సమక్షంలో పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగిందని, పరీక్షా కేంద్రాల వద్ద అన్ని రకాలు ఏర్పాటు బాగున్నాయని ఆయన తెలిపారు.

## పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**జలుమూరు, డిసెంబరు 13(వార్త):** యలమంచిలిలోని జెడ్పీహెచ్ఎస్‌లో పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ అందజేశారు. పాఠశాల ఇంగ్లీషు ఉపాధ్యాయులు రాము మాస్టారు స్వయంగా ముందుకొచ్చి చదువుతున్న 29 మంది పదవ తరగతి విద్యార్థులకు ఈ స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేసినట్లు ప్రధానోపాధ్యాయులు రఘు మాస్టారు తెలిపారు. అదేవిధంగా, అదే గ్రామానికి చెందిన రిటైర్డ్ డైరెక్టర్ జుత్తు సింహాచలం కూడా గతంలో పదవ తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసి వారి చదువుకు ప్రోత్సాహం అందించినట్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల విద్యాభివృద్ధికి సహకరిస్తున్న రాము మాస్టారు, జుత్తు సింహాచలం గార్లకు పాఠశాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ప్రధానోపాధ్యాయులు రఘు మాస్టారు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు.



# దుర్వాసన వెదజల్లుతోంది

### -బీసీ హాస్టల్ విద్యార్థుల ఆవేదన

### -మురుగు కాలువను శుభ్రం చేయించిన డాక్టర్ దుర్గారావు




**పలాస, డిసెంబరు 13 (వార్త):** దుర్వాసన వెదజల్లుతోందని బీసీ వెల్ఫేర్ హాస్టల్ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేయడంతో, బీసీ బాలుర హాస్టల్ ముందు మురుగు కాలువను శుభ్రం చేయించిన బిసి కార్పొరేషన్ డైరెక్టర్ విద్యార్థులు మొరపెట్టుకున్నారు. ఎందుకు ఆగిన చలించిపోయి బీసీ బాలుర హాస్టల్ ముందు మురుగు కాలువలను,పరిసరాలను పరిశీలించారు. చాలా రోజులుగా మురుగు కాల్వలు శుభ్రం చేయకపోవడంతో అపరిశుభ్రత నెలకొందని, దీంతో దుర్వాసన వెదజల్లుతోందని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. కాలువలను శుభ్రం చేయకపోవడంతో రాత్రిపూట దోమల బెడదతో ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. మురుగు గుంతల్లో పందులు, కుక్కలు స్వైరవిహారం చేస్తుండటంతో హాస్టల్ ముందు అపరిశుభ్రంగా మారిందని విద్యార్థులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. దీంతో విద్యార్థుల చదువుకు ఆటంకం కలుగుతుందని భావించి కాలువలో నిలిచి ఉన్న మురుగు పరిస్థితిని మున్సిపల్ కమిషనర్‌తో డాక్టర్ దుర్గారావు మాట్లాడి హాస్టల్ వద్ద గల పరిసరాలు పరిశుభ్రం చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకుగాను చెప్పిన వెంటనే, శనివారం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శేఖర్ కుమార్, సూపర్‌వైజర్ ఉదయ్‌శంకర్‌పాత్రో వచ్చి కాలువ చుట్టూ ఉన్న జంగిల్ క్లియరెన్స్ చేసి కాలువలో పూడికను జేసిబి సహాయంతో తొలగించి మురుగు సమస్యకు పరిష్కారం చూపించారు. పలాస జనసేన పార్టీ నాయకులు వంశీ కృష్ణ చౌదరి, గుజ్జ దేవరాజు, బంగారు కేదార్నాథ్, ఈ రోతు రామ్ కి, నందిగాం ధర్మారావు, విద్యార్థుల పాల్గొన్నారు.

# మందసలో భక్తి, శ్రద్ధలతో గాయత్రి యజ్ఞం



**మందస, డిసెంబరు 13(వార్త):** మందస పట్టణంలో గాయత్రి యజ్ఞం మారువారం భక్తి, శ్రద్ధలతో జరిగింది. గత వారం భారీ ఎత్తున 108 కుండముల గాయత్రీ జ్ఞాన మహాయజ్ఞాన్ని మందస పట్టణంలోని జైశ్రీమన్నారాయణ వెంచర్ లో మూడు రోజుల పాటు వైభవంగా పలు కార్యక్రమాలు జరిగాయి. హరిద్వార్ శాంతికుంజ్ ఆధ్వర్యంలో ఈ నెల 5న మందస శివార్లో గల గోపాలసాగరం నుంచి యజ్ఞస్థలం వరకు 251 కలశాలతో కలశయాత్ర, 1008 దీపాలతో దీపామహ యజ్ఞం, ఆరున గాయత్రి తీర్థ శాంతికుంజ్(హరిద్వార్) తత్వాధాన్ పండితులతో 108 కుండములతో గాయత్రీ జ్ఞాన మహాయజ్ఞం, దేవపూజనం, సర్వతోభద్ర వేదిక పూజనం నిర్వహించారు. ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అదేవిధంగా ఏడున సామూహిక గాయత్రీ జపం, గాయత్రీ జ్ఞాన మహాయజ్ఞం, పూర్ణాహుతి, అన్నప్రసాద వితరణ జరిగింది. ఈ మహా కార్యక్రమానికి ఈ ప్రాంతీయులే కాకుండా ఇతర రాష్ట్రాలు, ప్రాంతాల నుంచి భారీగా భక్తులు హాజరయ్యారు. యజ్ఞం నిర్వహించిన వారం రోజుల్లో మరోసారి యజ్ఞం నిర్వహించాలన్న ఆనవాయితీ ప్రకారం గాయత్రీ జ్ఞాన మహాయజ్ఞం జరిగిన ప్రదేశంలోనే మారువారం కూడా జరిపించారు.

కార్యక్రమంలో వడ్డి చంద్రశేఖరం, దేవరశెట్టి మార్కండేయులు, కిల్లంశెట్టి నరేష్, ఇప్పిలి వెంకటేశ్వరరావు, మద్ది సీతారాం, మల్లారెడ్డి హేమరాజు, కరతల తిరుపతి పాల్గొన్నారు.

# కామ్రేడ్ సీతారాం మృతి ఉద్దానానికి తీరని లోటు

### -నివాళులర్పించిన జుత్తు నీలకంఠం

**మందస, డిసెంబరు 13(వార్త):** కామ్రేడ్ నర్తు సీతారాం మృతి ఉద్దానానికి తీరని లోటని మాజీ ఎంఎల్‌ఏ స్వర్గీయ జుత్తు జగన్నాయకుల సోదరుడు, అగ్నికుల క్షత్రియ రాష్ట్ర మాజీ డైరెక్టర్, అగ్నికుల క్షత్రియ జిల్లా నాయకుడు జుత్తు నీలకంఠం అన్నారు. మందస మండలంలోని ఉద్దాన ప్రాంతం లొహరిబంద పంచాయతీ గొల్లలపాలెం గ్రామానికి చెందిన ప్రజా సమస్యల పోరాటాయోధుడు నర్తు సీతారాం అకాల మరణం చెందారు. సీతారాం కుటుంబాన్ని నీలకంఠం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్ధానం విప్లవ ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించిన ప్రజా ఉద్యమ నాయకుడు, ఉత్తరాంధ్ర జనశక్తి పార్టీ నాయకుడు, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం సభ్యుడైన కామ్రేడ్ నర్తు సీతారాం మృతి తీరని లోటన్నారు. గత 10సంవత్సరాలుగా నుంచి కిడ్నీవ్యాధితో బాధపడుతూ, డయాలసిస్ చేసుకుంటూ చనిపోవడం బాధాకరమన్నారు. ఉద్దానం ప్రాంతంలోని కిడ్నీ సమస్యలు పరిష్కరించాలని, 200పడకల కిడ్నీ ఆసుపత్రి, డయాలసిస్ సెంటర్ లు నిర్మించాలని పోరాటాలు చేశారన్నారు. అనారోగ్యం సైతం లెక్క చేయక ఉద్ధానం ప్రజా సమస్యలపై పోరాటం చేసి, కొబ్బరి, జీడిపిక్కలు మద్దతు ధర, వంశధార నీటిని ఉద్ధానం రైతులకు అందించాలని, జంతిబంద రిజర్వాయర్ నిర్మించే విధంగా ప్రభుత్వంతో చర్చలు జరిపించాలని, పచ్చని ఉద్ధానంలో విధ్వంసకరమైన కార్గో ఎయిర్‌పోర్ట్ కి వ్యతిరేకంగా మరింత ఎక్కువ మంది ప్రజలను చైతన్యం చేసి, ప్రజా ఉద్యమాలు చేయాలని ప్రోత్సాహించారు. చిన్నతనం నుంచే ప్రజా ఉద్యమాలకి ఆకర్షితులై జనశక్తి పార్టీలో చేరి రైతు ఉద్యమాలని ఉధృతం చేసే దిశగా అడుగులు వేశారన్నారు. నమ్ముకున్న సిద్ధాంతం కోసం చివరి శ్వాస వరకు పోరాటాలు చేశారన్నారు. కార్యక్రమంలో నీలకంఠంతో పాటు దున్న రామారావు, తెప్పల వీరాస్వామి తదితరులు ఉన్నారు.



## చిన్నారి భవ్యశ్రీ పుట్టినరోజున అన్నదానం





**మందస, డిసెంబరు 13(వార్త):** ఓ చిన్నారి జన్మదిన సందర్భంగా పేదలకు అన్నదానం చేశారు. సిక్కోలు ఉద్దానం సేవా సమితి ఆధ్వర్యంలో నిరుపేదలకు, అనాథలకు అన్నదానం చేశారు. మందస మండలంలోని పొత్తంగి గ్రామానికి చెందిన దుశ్శాసన దంపతులుకు భవ్యశ్రీ జన్మదినం పురష్కరించుకుని, ఈ అన్నదానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భవ్యశ్రీ మరెన్నో పుట్టిన రోజులు జరుపుకోవాలని సిక్కోలు ఉద్దానం సేవా సమితి ప్రతినిధులు ఆశీస్సులు అందజేశారు.



## పారా అథ్లెటిక్స్‌లో రజత పతకం




**పలాస, డిసెంబరు 13 (వార్త):** దుబాయ్ లో జరుగుతున్న పారా అథ్లెటిక్స్ లో పలాస మండలానికి చెందిన క్రీడాకారుడికి సిల్వర్ పథకం కైవసం చేసుకున్నారు . ఈ నెల 7 నుండి 14 తేదీ వరకు దుబాయ్ లో జరుగుతున్న ఏసియన్ యూత్ పారా క్రీడల్లో పలాస మండలం రెంటికోట గ్రామానికి చెందిన మంత్ర లోకేష్ "హై-జంప్" విభాగంలో 1.60 మీటర్లు ఎత్తు దూకి సిల్వర్ పథకం దక్కించుకున్నాడు. ఈ విషయం ఆ క్రీడాకారుడు యొక్క శిక్షకుడు కొణతాల రామారావు ఓ ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ పథకం రావడం చాలా ఆనందంగా గౌరవం ఉందని, తల్లిదండ్రులకు తనకు గ్రామానికి, జిల్లాకి తద్వారా ఈ రాష్ట్రానికి మంచి పేరు తెచ్చాడని కొనియాడారు. ఇతనిని ప్రేరణగా తీసుకొని మరింతమంది క్రీడలపై ఆసక్తి ఉన్నవారు బయటకు రావాలని, వారికి ఉచితంగా శిక్షణ ఇవ్వడానికి ఇప్పుడు సిద్ధంగా ఉన్నానని ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఈదుపురంలో సెమీ క్రిస్మస్ వేడుకలు



**ఇచ్ఛాపురం, డిసెంబరు 13(వార్త):** ఈదుపురం ఒడియా చర్చి లో భీమ్ బెహరా ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనము గా నిర్వహించారు.ట్రైబల్ ఏరియా లో పరిచర్య చేస్తున్న అనేక మంది దైవ సేవకులు పాల్గొన్నారు, ముఖ్య అతిథిగా ఆంధ్ర ప్రదేశ్ క్రిస్టియన్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి డా. ప్రత్తి అన్వేష్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. క్యాండిల్ సర్వీస్, కేక్ కటింగ్ నిర్వహించారు. పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు. భీమ్ బెహరా క్రిస్మస్ కానుకలు అందజేశారు. . ఏలీయా పాస్టర్, శేఖర్ పాస్టర్, మురళి పాస్టర్ , ఆనంద్ ,ప్రకాశ్ బాబు పాల్గొన్నారు.

## కొలిగాంలో ఇంటర్ అడ్మిషన్ డ్రైవ్

**ఇచ్ఛాపురం, డిసెంబరు 13(వార్త):** విలువలతో కూడిన క్రమశిక్షణ మరియు నాణ్యమైన విద్య విద్యార్థులకు లక్ష్యసాధనలో సాధ్యమవుతుందని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శరత్ బాబు అన్నారు. ఆయన ఆధ్వర్యంలో కళాశాల అధ్యాపకులు కొలిగాం ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శరత్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వం కళాశాల విద్యార్థులకు ఉచిత నోట్ మరియు పాఠ్య పుస్తకాలు, రుచికరమైన మధ్యాహ్న భోజనం తో పాటు నీట్ మరియు ఐఐటీ మొదలగు కాంపిటేటివ్ పరీక్షలకు కూడా ఉచిత మెటీరియల్ అందిస్తున్నదని , వారాంతం నీట్ మరియు ఎంసెట్ పరీక్షలు నిర్వహిస్తున్నదని, క్రమశిక్షణ మరియు అనుభవం, అంకితభావం ఉన్న అధ్యాపకుల తో బోధన జరుగుతుందని విద్యార్థులు ఈ చక్కనైన అవకాశాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు లో చేరి వినియోగించుకోవాని చెప్పారు. ఈ కార్యక్రమానికి అవకాశం కల్పించిన పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల కుమారికు అలాగే సహకరించిన సీనియర్ ఉపాధ్యాయులు నరేంద్రనాథ్ పట్నాయక్ కు,మిన్న చంద్ర మండల్ కు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నల్లాన రమేష్, పైడి సురేష్ కుమార్, నూకల రాజశేఖర్, హెన్నీ ప్రధాన్, చింతాడ పాపారావు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

# జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఎన్నికపై హర్షం



**పలాస, డిసెంబరు 13 (వార్త):** పలాస ఎమ్మెల్యే కార్యాలయం నందు ఎమ్మెల్యే గౌతు శిరీష సమక్షంలో గ్రంథాలయ చైర్మన్ గా ఎన్నిక కాబడిన పీరికట్ల విఠల్రావును పలాస ఏపీఎన్జీవో, గ్రీన్ ఆర్మీ అధ్యక్షులు బోనేల గోపాల్ శుభాకాంక్షలు శనివారం తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ పీరికట్ల విఠల్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో ముఖ్యమంత్రి ,రాష్ట్ర ,కేంద్ర మంత్రులు , ఎమ్మెల్యే సహకారంతో ఈ బాధ్యతను చేపట్టడం జరిగిందని తెలియజేశారు. ప్రభుత్వం నిర్దేశించిన బాధ్యత ప్రకారం గ్రంథాలయాలు ఆధునికరించి యువతకు, ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా నా వంతుగా ప్రయత్నం చేస్తానని, ప్రజలు కూడా దీనిలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారి సద్గుణ బాబు, పలాస మండల తెలుగుదేశం ముఖ్య నాయకులు దువ్వాడ సంతోష్ నాయుడు, వెలుగు ఏపీఎం కే జాంబవతి, పలాస మండల సమైక్య అధ్యక్షురాలు శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మందస కేజీబీవీ విద్యార్థినిల ప్రతిభ

### -పలు క్రీడల్లో బహుమతులు



**మందస, డిసెంబరు 13(వార్త):** మందస మండలంలోని వీరగున్నమ్మపురం సమీపంలో గల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు క్రీడల్లో ప్రతిభ చూపారు. వజ్రపు కొత్తూరు మండలం నగరంపల్లి ఉన్నత పాఠశాలలో నిర్వహించిన 76వ పలాస నియోజకవర్గ అంతర పాఠశాల నుండి జూనియర్, సీనియర్ విభాగంలో పలు క్రీడలలో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు గెలుపొందారు. జూనియర్ విభాగంలో ఖోఖోలో ప్రథమస్థానం, వాలీబాల్ లో ప్రథమస్థానం, టెన్నిక్వాయిట్లో ప్రథమస్థానం, బ్యాట్మెంటన్ లో ద్వితీయస్థానం కైవసం చేసుకున్నారు. అదేవిధంగా అథ్లెటిక్స్ లో 100 మీటర్ల పరుగు పందెంలో ఎస్.కల్పన రెండో స్థానం, 200మీటర్ల పరుగు పందెంలో వై.ఛాందిని మొదటి స్థానం, 400 మీటర్లలో వై.చాందిని మొదటిస్థానం, 400 మీటర్లలో ఎస్.సింధు రెండోస్థానం, 800మీటర్లలో ఎస్.సంతు మొదటిస్థానం, షాట్ పుట్ లో ఎన్.మనీషా మొదటి స్థానం, లాంగ్ జంప్ లో ఎస్.కల్పన మూడో స్థానం, హైజంప్ లో ఎస్.యశోద రెండవ స్థానం, జావలిన్ త్రోలో ఎస్.యశోద మొదటి స్థానం, 4%ఇ%100 రిలే పరుగు పందెంలో మూడో స్థానం సింధు, దివ్య, కల్పన, మనీషా గెలుపొందారు. అలాగే 35పాయింట్లుతో గేమ్స్ చాంపియన్ షిప్, స్పోర్ట్స్ ఛాంపియన్ షిప్ సాధించారు. సీనియర్స్ విభాగం అథ్లెటిక్స్ లో టి.తపస్వి మూడు కిలోమీటర్ల పరుగులో మొదటి స్థానం, లాంగ్ జంప్ లో మూడవ స్థానం, జావెలిన్ త్రో లో ఎస్.సంధ్య మొదటి స్థానం, 200మీటర్ల పరుగులో బి.జ్ఞానేశ్వరి రెండవ స్థానం, 800మీటర్ల పరుగులో ఎస్.దేవి మొదటిస్థానం, బి.జ్ఞానేశ్వరి రెండవస్థానం, షాట్ పుట్ లో జి.విమల మొదటి స్థానం, 4%ఇ%100 రిలే పరుగు పందెంలో తపస్వి, సంధ్య, జ్ఞానేశ్వరి, దేవిలు మూడవ స్థానం సాధించారు. క్రీడల్లో కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినులు మంచి ప్రతిభ చూపగా, విద్యాలయం ప్రిన్సిపాల్ రఘుపాత్రుని వాసంతి, పీఈటీ సంతోషి, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.





## సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్

### - ఎమ్మెల్యే గౌతు శిరీష -25 వినతుల స్వీకరణ



**పలాస, డిసెంబరు 13 (వార్త):** ప్రజల సమస్యలు పరిష్కరించిందికే గ్రీవెన్స్ నిర్వహిస్తున్నామని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. శనివారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల పార్టీ కార్యాలయంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమానికి 25 వినతులు వచ్చాయి. ప్రధానంగా ఇండ్ల స్థలాలు, ఇల్లు మంజూరు, వృద్ధాప్య పింఛన్లు, స్పౌస్ పెన్షన్లు, రోడ్లు, విద్యుత్ దీపాలు, మురికి కాలువలు ఏర్పాటు, జీరో ఎక్స్టెంట్ పాసుబుక్కుల కోసం ఇలా వివిధ రకాల సమస్యలపై 25 వినుతులు అందాయని ఎమ్మెల్యే సిబ్బంది తెలిపారు. కొన్నిటిని చరవాణిలో అక్కడికక్కడే ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కారం చేశారు. మిగతా వాటిని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దువ్వాడ శ్రీకాంత్, కోరికన శంకర్, కూటమినేతలు కొర్ల కన్నారావు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసుపరిష్కారం



**ఇచ్ఛాపురం, డిసెంబరు 13(వార్త):** పెండింగ్ కేసులు సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ సరైన వేదిక అని కక్షిదారులు లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జూనియర్ సివిల్ జడ్జ్ , మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ పి ఫరీస్ కుమార్ అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో ఆయన అధ్యక్షతన జాతీయ లోక్అదాలత్ కార్యక్రమం జరిగింది. లోక్ అదాలత్ ద్వారా 375 కేసులు పరిష్కారం అయ్యాయని తెలిపారు. ఇందులో ఐపీసీ-3, ఎక్సైజ్-46, సీసీలు-17, ఎస్టీసీ-242, మోటార్ వెహికల్ కేసులు-8, ట్రాఫిక్-22, ఓపెన్ డ్రింకింగ్-2, పేకాట-6, సివిల్-6, ఇంజెక్షన్-1, డిక్లరేషన్-1, ఈపీ-3, ఆర్సీసీ-1, ఎన్ఏ యాక్ట్-2, చెక్ బౌన్స్-1, పరిష్కారం అయ్యాయని తెలిపారు. ఎస్టీసీ కేసులనుండి రూ1.50 లక్షలు, మనీ షూట్ 3 కేసుల నుండి రూ4 లక్షల83 వేల 100, చెక్ బౌన్స్ కేసు నుండి రూ197వేలు వసూలు చేయటం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ నాగరాజుపాత్రో, న్యాయవాదులు గిన్ని సీతయ్యరెడ్డి, ఎం రాంబాబు, ప్రేమలత, సంతోష్ కుమార్ సాహు, ఎస్ఎల్ నారాయణ, రంగారావు. ఏ సత్యన్నారాయణ,సమంతో, సీఐ మీసాల చిన్నమనాయుడు పాల్గొన్నారు.

## మంత్రి కింజరాపుతో విఠల్ భేటీ



**పలాస, డిసెంబరు 13(వార్త):** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రికింజరాపు అచ్చంనాయుడు మర్యాద పూర్వకంగా కలిసిన శ్రీకాకుళం జిల్లా పౌర గ్రంథాలయం నూతన చైర్మన్ పీరుకట్ల విఠల్ శనివారం భేటీ అయ్యారు. ఆయనతో పాటు పలాస మున్సిపాలిటీ, పలాస మండల పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొని గౌరవ మంత్రి వర్యులకు కృతజ్ఞతాభినందనములు తెలియజేశారు. అనంతరం పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కలిసి ఆమెకు కూడా కృతజ్ఞతాభినందనములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేతలు దువ్వాడ సంతోష్ నాయుడు, బూర్లో కృష్ణంరాజు, కిక్కిరి ఢిల్లీ, తమ్మినేని గంగారం, కుతుమ లక్ష్మణ్, టిడిపి కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా నవోదయ పరీక్ష



**ఇచ్ఛాపురం, డిసెంబరు 13(వార్త):** స్థానిక స్వర్ణభారతి ఇంగ్లిషు మీడియం స్కూల్ జవహార్ నవోదయ 2026 ప్రవేశ పరీక్షకు సుమారు 288 మంది విధ్యార్థులకుగాను 261 మంది హాజరయ్యారు. స్వర్ణ భారతి పరీక్ష కేంద్రంతో భాష సంపరింటెంటర్ గా హేమంత్ రవి, లైజినింగ్ ఆఫీసరగా సురేష్ వ్యవహరించారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించారు. పరీక్షకేంద్రంలో అన్ని సౌకర్యాలు త్రాగునీరు, సాకర్యాలు చిన్నారులకు కల్పించారు. పరీక్షలు ప్రశాంతంగా నిర్వహణపై లైజినింగ్ ఆధాసర్ సంతృప్తి వ్యక్త పరిచినట్లు చైర్మన్ తులసీదాసు రెడ్డి చెప్పారు.

**ఇచ్ఛాపురం, డిసెంబరు 13(వార్త):** మున్సిపల్ బాలికొన్నత పాఠశాల లోజవహర్ నవోదయ విద్యాలయాలకు గాను 6వ తరగతిలో అడ్మిషన్ కొరకు ఈ రోజు ప్రవేశ పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలకు 288 మంది విద్యార్థులకు కేటాయించగా 271 మంది విద్యార్థులు హాజరయ్యారు. 17 మంది పరీక్షకు హాజరవ్వలేదు. ఈ పరిక్ష కోసం చీఫ్ సూపరింటెండెంట్ గా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇచ్చాపురం ప్రధానోపాధ్యాయులు కాకర సూర్యారావు మరియు క్లస్టర్ లెవెల్ అబ్జర్వర్ గా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కోలిగాం హిందీ ఉపాధ్యాయుడు నరేంద్ర నాథ్ పట్నాయక్ హాజరయ్యారు. డిపార్ట్మెంట్ ఆఫీసర్ గా కవిటి మండల విద్యాశాఖాధికారి మజ్జి ధనుంజయ పర్యవేక్షించారు.



## శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న మంత్రి



**టెక్కలి, డిసెంబరు 13(వార్త):** టెక్కలిలో ఉన్న శ్రీ వైభవ వెంకటేశ్వర స్వామిని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు మంత్రి కి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద ఆశీర్వచనాలు అందజేశారు. దర్శనానంతరం మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి పనులు వేగవంతం చేయాలని సూచించారు. వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, రైతులు సమృద్ధిగా పంటలు పండించి సుభిక్షంగా జీవించాలని ప్రార్థించినట్లు తెలిపారు. వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి రంగాల్లో ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు విజయవంతం కావాలని స్వామివారిని వేడుకున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రోడ్డుపై గుంతలు.. ప్రయాణికులకు అగచాట్లు

### నరసన్నపేట-కంబకాయ రహదారి దుస్థితిపై చోదకుల ఆవేదన



**నరసన్నపేట, డిసెంబరు 13(వార్త):** నరసన్నపేటలోని పాత బస్టాండ్ నుంచి కంబకాయ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గుంతలమయమై ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది. రహదారి అంతటా ఏర్పడ్డ గోతుల కారణంగా వాహనచోదకులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోతులు స్పష్టంగా కనిపిస్తున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని చోదకులు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వర్షపు నీరు, మురుగు ఈ గోతుల్లో చేరి దుర్వాసన వ్యాపిస్తోందని తెలిపారు. దీంతో ప్రయాణం మరింత కష్టతరంగా మారుతోందని పేర్కొన్నారు. ఈ రహదారిపై నిత్యం విద్యార్థులు, ఉద్యోగులు, స్థానికులు ప్రయాణం చేయాల్సి వస్తుండటంతో ప్రమాదాల ముప్పు కూడా పెరిగిందని వాహనదారులు చెబుతున్నారు. గుంతలతో తమకు వెతలు తప్పవా, ఈ మార్గం ఎప్పుడు సుగమంగా మారుతుందో చెప్పాలని అధికారులను వారు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే రహదారి మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఉపశమనం కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన టెట్

**నరసన్నపేట, డిసెంబరు 13(వార్త):** నరసన్నపేటలోని కోర్ టెక్నాలజీ కేంద్రాల్లో ఏపీ ఉపాధ్యాయ అర్హత పరీక్షలు (టెట్) శనివారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 8:30 గంటలకే అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకొని పరీక్షలకు హాజరయ్యారు. ఈ పరీక్షలను డిపార్ట్మెంటల్ అధికారి పేడాడ దాలినాయుడు పర్యవేక్షణలో నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టెట్ పరీక్షలను ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలుగా నిర్వహిస్తున్నామని తెలిపారు. మొత్తం 640 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరై తమ అర్హతను నిరూపించుకుంటున్నారని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లు పూర్తిగా చేపట్టడంతో పాటు భద్రతా చర్యలు కూడా కట్టుదిట్టంగా అమలు చేసినట్లు అధికారులు తెలిపారు. ఎలాంటి అవాంతరాలు లేకుండా పరీక్షలు సజావుగా జరుగుతున్నాయని, అభ్యర్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా అన్ని చర్యలు తీసుకున్నామని అధికారులు స్పష్టం చేశారు.



# క్రీడల్లో విజయానికి నిరంతరం శ్రమించాలి

### - ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**పోలాకి, డిసెంబరు 13(వార్త):** మబగాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ మరియు గ్రిగ్స్ క్రీడా పోటీల ముగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ముఖ్య అతిథిగా హాజరై, గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు%-%ఓటమి సహజమని, ఓటమితో నిరుత్సాహపడకుండా గెలుపు దిశగా నిరంతరం ప్రయత్నించినప్పుడే క్రీడల్లోనే కాకుండా జీవితంలోనూ ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని అన్నారు. గ్రామ స్థాయికి పరిమితం కాకుండా జిల్లా, రాష్ట్ర, అంతర్జాతీయ స్థాయిలో కూడా క్రీడారంగంలో ప్రతిభ చాటాలని విద్యార్థులను ప్రోత్సహించారు. కూటమి ప్రభుత్వం క్రీడల అభివృద్ధి, క్రీడాకారుల ప్రోత్సాహం దిశగా అవసరమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, ప్రధానోపాధ్యాయులు, వివిధ పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కాశీబుగ్గ ప్రభుత్వ పాఠశాలకు గ్రిగ్స్‌లో పతకాల వెల్లువ



**పలాస, డిసెంబరు 13 (వార్త):** ఈ నెల 11, 12 తేదీల్లో జరిగిన వజ్రపుకొత్తూరు మండలం, నగరంపల్లిలో నిర్వహించిన పలాస నియోజకవర్గ స్థాయి గ్రిక్స్ మీట్ లో జడ్పీహెచ్ఎస్ కాశిబుగ్గ విద్యార్థుల విజయకేతనం ఎగురవేశారు. మొదటి రోజు జూనియర్ బాయ్స్ అథ్లెటిక్స్ లో లాంగ్ జంప్ లో మొదటి స్థానం, లక్ష్మణ్ ట్రిపుల్ జంప్ లో మొదటి స్థానం, తనీష్

-షార్ట్ పుట్ లో మొదటి స్థానం, మనోజ్
-100 మీటర్స్ తృతీయ స్థానం, లక్ష్మణ్
-200 మీటర్స్ తృతీయ స్థానం, లక్ష్మణ్
-4ఐ100 రిలేలో తృతీయ స్థానాన్ని జ్యోతిష్, లక్ష్మణ్, మనోజ్, తనీష్, సీనియర్ బాయ్స్ అథెల్టిక్స్
-800 మీటర్స్ ద్వితీయ స్థానం, చరణ్
-లాంగ్ జంప్ లో ద్వితీయ స్థానం, సందీప్
-ట్రిపుల్ జంప్ లో ద్వితీయ స్థానం, సందీప్
-షార్ట్ పుట్ లో ద్వితీయ స్థానం, గర్ల్స్ అథ్లెటిక్స్ జూనియర్స్
-హైజంప్ లో హేమలత మొదటి స్థానం,
-ట్రిపుల్ జంప్ లో ప్రియా తృతీయ స్థానం, గర్ల్స్ జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ లో మొదటి స్థానం,
-సీనియర్ బాల్ బ్యాట్మెంటన్ లో ద్వితీయ స్థానం, బాయ్స్ జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ లో మొదటి స్థానం, బాయ్స్ సీనియర్ బాల్ బ్యాట్మెంటన్ లో మొదటి స్థానం కైవాసం చేసుకున్నారు. వివిధ రకాల క్రీడల్లో పథకాలు పొంది, గేమ్స్ అండ్ స్పోర్ట్స్ ఆల్ రౌండ్ ఛాంపియన్షిప్,

స్పోర్ట్స్ ఓవరాల్ ఛాంపియన్షిప్, స్పోర్ట్స్ ఇండివిడ్యువల్ ఛాంపియన్షిప్ ను పొందారు. ఈ సందర్భంగా కాశీబుగ్గ ప్రధానోపాధ్యాయుడు చిన్నంనాయుడు విద్యార్థుల విజయాన్ని అభినందిస్తూ ఈ విజయాలకు కారణం అయిన వ్యాయామ ఉపాధ్యాయులు రవికాంత్, హరినాథ్, గణేష్ లను హర్షణ వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు.

# కోటి సంతకాల సభను విజయవంతం చేయండి

### -యువనేత డా.ధర్మాన కృష్ణ చైతన్య

**నరసన్నపేట, డిసెంబరు 13(వార్త):** కూటమి ప్రభుత్వం మెడికల్ కళాశాలు ప్రైవేటు పరం చేయడం పై కోటి సంతకాల సేకరణ నిరసన ఉద్యమంలో భాగంగా ఈ నెల 15వ తేదీన శ్రీకాకుళం పట్టణం టౌన్ హాల్లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను పార్టీ శ్రేణులు విజయవంతం చేయాలని నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. శనివారం ఉదయం నరసన్నపేట పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం లోని 4 మండలాల క్లస్టర్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని అత్యధికంగా 60 వేలు సంతకాలు సేకరించి నరసన్నపేట ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. అందుకు సహకరించిన పార్టీ శ్రేణులకు, అనుబంధ విభాగాల అధ్యక్షులు, ప్రజా సంఘాలకు విద్యార్థులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 15 తేదీన జరగనున్న బహిరంగ సభకు కూడా నరసన్నపేట నుండి అత్యధికంగా జనాలు తరలిరావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు వాన గోపి, ముద్దాడ బైరాగి నాయుడు, పార్టీ అధ్యక్షులు కనుసు సీతారాం, కణతి కృష్ణారావు, వరుదు వంశీకృష్ణ తోపాటు నియోజకవర్గ అన్ని అనుబంధ విభాగాల అధ్యక్షులు, క్లస్టర్ కో ఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు. ల



జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## పేదవాడి సొంతింటి కల సాకారం చేసుకోండి



**పలాస, డిసెంబరు 13(వార్త):** పేదవాడి సొంతింటికల నిజం చూసుకోవాలని, 2019 -2024 మధ్యలో గల వివిధ దశలలో ఆగిపోయిన ఇళ్లు నిర్మాణాలు (ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో గల) పూర్తి చేయాలని సోషల్ డెవలప్ మెంట్ స్పెషలిస్ట్ చెన్నారు. మల్లేశ్వరరావు ఒక పత్రిక ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం వివిధ వర్గాలవారికి ప్రత్యేకంగా ఆగిపోయిన ఇళ్లు నిర్మాణాలు పూర్తి చేయడానికి అదనపు సహాయం అందిసదంజరిందని తెలిపారు. బిసి వారికి 50,000 లు ఎస్ సి వారికి, 50,000లు ఎస్ టి వారికి 75,000 లు ఆదివాసీ గిరిజనులకు లక్ష రూపాయలు కూటమి ప్రభుత్వం అందించడం జరుగుతోందని చెప్పారు. ఈ అదనపు సహాయం సద్వినియోగం చేసుకొని ఇళ్లు నిర్మాణాలు పూర్తి చేసి మీ పేదవాడి సొంతింటికల పూర్తి చేసుకోవాలని కోరారు.



## అయ్యప్ప స్వామి పడిపూజలో మంత్రులు

**శ్రీకాకుళం, డిసెంబర్ 13(వార్త):** కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు దంపతులు శనివారం శ్రీకాకుళంలోని తన స్వగృహంలో జరిగిన అయ్యప్ప పడిపూజ, భజన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. మంత్రి అచ్చెన్నాయుడు తో పాటు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, తదితరులు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శ్రీకాకుళం నగరంలోని ధర్మశాస్త సన్నిధానంలో ప్రధాన అర్చకులుగా ఉన్న శంకర శర్మ బృందం ఆధ్వర్యంలో పడిపూజ మహోత్సవం, విశేష అభిషేకాలు శాస్త్రోక్తంగా జరిగాయి. అయ్యప్ప మాలధారుల శరణు ఘోష మధ్య అత్యంత భక్తి శ్రద్ధలతో కార్యక్రమం జరిగింది. వివిధ సన్నిధానల నుండి పాల్గొన్న అయ్యప్ప మాలధారులు పడిపూజ, భజన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. వేద మంత్రోచ్చారణ మధ్య పడిపూజ ఘనంగా పూర్తయిన తరువాత అయ్యప్ప భజన రెట్టించిన ఉత్సాహంతో జరిగింది. మణికంఠుడిని కీర్తిస్తూ గొంతెత్తిన స్వామి భక్తులు.. ఆధ్యాత్మికతను ఉట్టిపడేలా అయ్యప్ప కీర్తనలు పాడారు. మధ్యలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా అయ్యప్ప కీర్తనలు, నామ సంకీర్తనను భక్తితో ఆలపించారు. కఠిన నియమాల మధ్య జరిగే అయ్యప్ప స్వామి మాలధారణ ఎంతో మానసిక ప్రశాంతతను అందిస్తుందని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. తాను కూడా గతంలో అయ్యప్ప మాలను వేసి ఆ ఆధ్యాత్మిక అనుభవాన్ని పొందానని తెలిపారు. దేశ వ్యాప్తంగా అయ్యప్ప మాల ధారణ వేసిన భక్తులు వారి దీక్షను నిర్విఘ్నంగా పూర్తి చేసుకుని ఆ మణికంఠుడు ఆశీస్సులు పొందాలని ఆకాంక్షించారు.

## పొందూరు ఖద్దరు జీఐ గుర్తింపు గర్వించదగ్గ విషయం

**శ్రీకాకుళం, డిసెంబర్ 13(వార్త):** ఎన్నో ఏళ్ల కల నెరవేరింది, పొందూరు ఖాదీకి జియోగ్రాఫికల్ ఇండికేషన్ ట్యాగ్‌ను జి.ఐ. రిజిస్ట్రీ అధికారికంగా మంజూరు చేయటం గర్వంగా ఉందని జిల్లా ఇంచార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ చారిత్రాత్మక గుర్తింపు, పొందూరు ఖాదీ యొక్క ప్రత్యేకతను స్థిరంగా ఉంచడమే కాక, సుస్థిర అభివృద్ధికి బాటలు వేస్తుందని, ఆ ఖాదీ ఖ్యాతిని ఇన్నాళ్లు కాపాడుకుంటూ వచ్చిన వారికి కొత్త అవకాశాలను కల్పిస్తుందని ఆయన అన్నారు. ఈ గౌరవం తరతరాలుగా ఈ నైపుణ్యాన్ని నిలబెట్టిన నేతన్న శ్రమకు మరియు నిబద్ధతకి అంకితమని, వారి పట్టుదల, కళాత్మకత ఈ సంప్రదాయాన్ని నిలబెట్టి, శ్రీకాకుళం వారసత్వాన్ని గర్వానికి ప్రతీకగా నిలిపిందని పేర్కొన్నారు. పొందూరు ఖాదీకి ఈ గుర్తింపు రావడం కోసం సుదీర్ఘం పనిచేసి గుర్తింపు సాధించిన కేంద్ర మంత్రివర్యులు కింజరపురం రామనాయుడు కి అభినందనలు తెలియజేస్తున్నానని అయన అన్నారు. పొందూరు ఖాదీని మనం అందరం కలసి కాపాడుకుందామని, ప్రోత్సహిద్దామని, భవిష్యత్తు తరాలకు మన వారసత్వంగా అందిద్దామని జిల్లా ఇంచార్జి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కార్యాలయం నుంచి విడుదలైన ప్రకటనలో తెలియజేశారు.

## బంగారు కుటుంబాలు తయారు చేయడమే లక్ష్యం




**శ్రీకాకుళం, డిసెంబర్ 13(వార్త):** అట్టడుగు వర్గాల వారికి అన్ని విధాలుగా ఆదుకొని బంగారు కుటుంబాలుగా తయారు చేసేందుకు ముందుకు వచ్చిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ శ్రీకాకుళం శాఖ వారికి ప్రత్యేక కృతజ్ఞతలను శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. పీపుల్స్ ప్రైవేట్ పబ్లిక్ పార్ట్నర్షిప్ ద్వారా అట్టడుగు వర్గాల వారికి వైద్యపరంగా, విద్య పరంగా, ఆర్థిక స్థితిగతుల పరంగా అన్ని విధాల ఆదుకొని వృద్ధి చెందే విధంగా కృషి చేసేందుకు ఐఎంఏ శ్రీకాకుళం వారు ముందుకు రావడం అభినందనీయమన్నారు. శనివారం స్థానిక కాకి వీధి యుపిహెచ్సిలో నిర్వహించిన పీఫోర్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. 1200 మందిని బంగారు కుటుంబాలు తయారు చేయడం లక్ష్యంగా ఐఎంఏ సంకల్పించిందని అందులో భాగంగా మొట్టమొదటిగా ఈ కార్యక్రమం నిర్వహించారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్ 2047 ద్వారా సామాన్య ప్రజలు ఆర్థిక పరిస్థితులు మెరుగుపడే విధంగా తయారు చేయడానికి సంకల్పించే కార్యక్రమంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించమని, భవిష్యత్తులో మరింత మందిని అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి, డిసిహెచ్ఎస్ కల్యాణ్ బాబు, ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ గొండు గంగాధర్, డాక్టర్ సనపల నరసింహమూర్తి, డాక్టర్ గుప్తా, పలువురు వైద్యులు, వైద్య సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు, స్థానిక నాయకులు పాల్గొన్నారు

## నేటి నుంచి ఇంధన పొదుపు వారోత్సవాలు



**శ్రీకాకుళం, డిసెంబర్ 13(వార్త):** ఇంధన పొదుపు వారోత్సవాలను ఈనెల 14 నుండి 20 వరకు నిర్వహించనున్నామని ఎపిఈపీడిసియల్ ఎస్ఈ నాగిరెడ్డి కృష్ణమూర్తి శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. విద్యుత్ పొదుపు అవగాహన ర్యాలీలు నిర్వహిస్తామన్నారు. పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. స్వయం సహాయక మహిళ బృందాలతో ముగ్గుల పోటీలు నిర్వహించి వారికి ఇంధన సంరక్షణ పద్ధతులు, స్టార్ రేటెడ్, గృహోపకరణాల ప్రయోజనాలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. 'విద్యుత్ పొదుపు ఆవశ్యకత, నూతన సాంకేతిక విజ్ఞానం' అనే అంశంపై నిష్ణాతులచే ఇంజనీరింగ్ కాలేజీల్లో వర్క్ షాపులు నిర్వహిస్తారన్నారు. విద్యుత్ పొదుపు ఆవశ్యకత గురించి వినియోగదారులతో అన్ని విద్యుత్ కార్యాలయాల్లో అవగాహన సదస్సులు నిర్వహించబడుతుందన్నారు. విద్యుత్ పొదుపుపై అవగాహన నిమిత్తం గ్రామీణ ప్రాంతాల్లో జానపద కళాకారులు, జన విజ్ఞాన వేదిక కార్యకర్తలతో ప్రదర్శనలు ఉంటాయన్నారు.

## 15న టెక్కలిలో ప్రజా ఫిర్యాదుల నమోదు, పరిష్కార వేదిక



**శ్రీకాకుళం, డిసెంబర్13(వార్త):** టెక్కలిలో ఈనెల 15న ప్రజా ఫిర్యాదుల నమోదు పరిష్కార వేదిక కార్యక్రమంనకు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌తో పాటు జిల్లాస్థాయి అధికారులు పాల్గొననున్నారు. టెక్కలి ఆర్డిఓ (సబ్ కలెక్టర్)కార్యాలయ ఆవరణలోని సమావేశ మందిరములో ఉదయం 10 గంటల నుండి నిర్వహిస్తారని శనివారం శ్రీకాకుళంలో విడుదల చేసిన ప్రకటనలో జిల్లా రెవిన్యూ అధికారి ఎస్.వి లక్ష్మణ తెలియజేశారు. ప్రజా ఫిర్యాదుల నమోదు పరిష్కార వేదిక అర్జీదారులు వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవడానికి నేరుగా ఈ కార్యక్రమం నందు లేదా మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి డాట్ ఇన్ వెబ్సైట్ లో వారి యొక్క అర్జీలు నమోదు చేసుకోవచ్చునన్నారు. అర్జీ దారుల అర్జీల నమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం గూర్చి తెలుసుకోవాలంటే 1100కి నేరుగా కాల్ చేయవచ్చని వివరించారు. అర్జీదారులు గమనించి నేడు నిర్వహించే ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదికను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రాజీ పడదగ్గ కేసులను పరిష్కరించుకోవాలి

### - జూనియర్ సివిల్ జడ్జి యూ మాధురి




**పలాస, డిసెంబరు 13(వార్త):** రాజీ పడదగ్గ కేసులను పరిష్కరించుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి యూ మాధురి అన్నారు. సుప్రీంకోర్టు, హైకోర్టు ఆదేశాలపై శనివారం పలాస జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో జాతీయ లోక్ అదాలత్ ను నిర్వహించారు. మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు, జూనియర్ సివిల్ జడ్జి యు. మాధురి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద మొత్తంలో కేసులు రాజీ చేయడం జరిగింది తెలిపారు. ముందుగానే ప్రీ లోక్ అదాలత్ నిర్వహించి రాజీ పడదగ్గ కేసుల్లో రాజీ చేయించి లోక్ అదాలత్ లో అవార్డులను పాస్ చేశారు. అదేవిధంగా అపరాధ రుసుము కేసుల్లో జరిమానాల విధించి కేసులను పరిష్కరించారు. సివిల్, క్రిమినల్ భార్య భర్తల కేసుల్లో కలిపి 620 పైగా కేసులను పరిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీపీ రమేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఫయాజ్ అహ్మద్, ఉపాధ్యక్షులు బి కేర్ పట్నాయక్, జాయింట్ సెక్రెటరీ జిఎంఎస్ అనిల్ రాజ్, ఏజీపీ పిండి వెంకట్రావు, సెక్రెటరీ బెండి కాళిదాస్, తాండ్ర మురళీమోహన్రావు, పి ఎల్ నారాయణ, ఎన్ విశ్వేశ్వరరావు, వై హేమ కుమార్, జి ప్రభాకర్ రావు, శ్యాంసుందర్రావు, డి మోహన్ రావు, వి రవి, తేజేశ్వరరావు, బి రవికుమార్, కాశీ బుగ్గ సీఐ రామకృష్ణ, కాశీబుగ్గ ఎస్సై నరసింహ మూర్తి, ఎక్సైజ్ ఎస్ఐ బి సయ్యద్, సయ్యద్ బి సూపర్డెంట్ కే కృష్ణ పెద్ద ఎత్తున కక్షిదాలు తదితరులు పాల్గొన్నారు.

## మత్తుకు బానిసైతే భవిష్యత్ అంధకారం




**నరసన్నపేట, డిసెంబరు 13(వార్త):** మత్తు పదార్థాలకు అలవాటు పడితే యువత భవిష్యత్తు పూర్తిగా నాశనం అవుతుందని నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం. శ్రీనివాస్ హెచ్చరించారు. "హలో యువతా మేలుకో, చెడు వ్యసనాల నుండి నిన్ను నువ్వే కాపాడుకో" అనే నినాదంతో యువతలో మత్తు పదార్థాలపై అవగాహన కల్పించేందుకు ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ముద్రించిన గోడ పత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జలుమూరు, సారవకోట, పోలాకి ఎస్ఐలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, విద్యార్థి దశలోనే పుస్తకాలపై శ్రద్ధ పెట్టితే ఉన్నత ఉద్యోగాలు సాధించి జీవితాన్ని బంగారు బాటలో నడిపించుకోవచ్చని సూచించారు. తెలిసీ తెలియని వయసులో యువత చెడు వ్యసనాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మత్తు పదార్థాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉన్నప్పుడే యువత తమ లక్ష్యాలను చేరుకోగలరని అన్నారు. మత్తు పదార్థాల నిర్మూలనకు, వాటికి వ్యతిరేకంగా సమాజంలో చైతన్యం కల్పిస్తున్న ఏఐవైఎఫ్ కార్యక్రమాలను సీఐ ఈ సందర్భంగా అభినందించారు. యువత తమ శక్తిని సానుకూల మార్గాల్లో వినియోగించి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బొత్స సంతోష్, జిల్లా కార్యదర్శి కొన్న శ్రీనివాస్, శ్రీకాకుళం టౌన్ కన్వీనర్ వై. వేణు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు హారిణి ఎంపిక






**సంతబొమ్మాళి, డిసెంబరు 13(వార్త):** జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు నౌపడ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థిని పరపటి హరిని ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్ తెలిపారు. ఈనెల 10వ తేదీ నుం12వ తేదీ వరకు పల్నాడు జిల్లా పెద్దకూరపాడు లో జరిగిన 51వ రాష్ట్రస్థాయి జూనియర్ అండర్ - 20 బాల బాలికల కబడ్డీ పోటీలలో శ్రీకాకుళం బాలికల జట్టు ద్వితీయ స్థానాన్ని, బాలుర జట్టు తృతీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు. బాలికల జట్టు విజయం సాధించడంలో నౌపడ విద్యార్థినిలు కీలకపాత్ర పోషించారు. ఈ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన పరపటి హరిని జాతీయస్థాయికి ఎంపిక చేశారు. హరిని జాతీయస్థాయికి ఎంపికపై ఉపాధ్యాయులు విద్యార్థులు, క్రీడాకారులు, గ్రామస్తులు, హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో సత్తా చాటిన నౌపడ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు భాను ప్రకాష్ వ్యాయామ ఉపాధ్యాయులు జనార్ధన రావు, శాంతారావు, ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

## వాటర్ షెడ్ పనులను పరిశీలించిన అసిస్టెంట్ కమిషనర్



**సంతబొమ్మాళి, డిసెంబరు 13(వార్త):** సంతబొమ్మాళి మండలంలో తేనెనీలాపురం వాటర్షెడ్ ప్రాజెక్ట్ సంబంధించి పనులను వాటర్ షెడ్ కమిషనర్ సాగర్ కుమార్ రెడ్డి శనివారం పరిశీలించారు. ఈ ప్రాజెక్టు కింద మండలానికి రెండు కోట్ల 66 లక్షలు మంజూరు అయ్యాయని ఆయన తెలిపారు. ముందుగా యామలపేట ఆకాశల పురం,, వడ్డితాండ్ర గ్రామాలలో వాటర్ షెడ్ పనులకు అనువుగా ఉన్నాయా లేదా అనేది చూశారు. ఈ వాటర్ సెడ్ పనులకు సంబంధించి కొండ దిగు ప్రాంతాలు వంశధార కెనాల్ కు అనుకోని ఉన్న ప్రాంతాలు అనువుగా ఉంటాయని అయన తెలిపారు. ఈ పనుల్లో భాగంగా ఫారం పాండ్లు నీటి కుంటలు చెక్ డ్యామ్ లో నిర్మించాల్సి ఉంటుందన్నారు. మండలంలో అటువంటి ప్రాంతాలను గుర్తించి వాటర్ షెడ్ ప్రాజెక్టు పనులు చేపట్టాల్సి ఉందని సిబ్బందికి ఆదేశించారు. ఆయనతో పాటు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీడీ శైలజ, ఏపీఓ పంగ నర్సింమూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

### కొత్త బియ్యం కార్డు జారీకి
## ప్రభుత్వం కీలక నిర్ణయం

* విలేజ్ మాల్స్‌గా..రేషన్ డిపోలుగా మార్చేందుకు కసరత్తు
* ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునేలా కొత్త వ్యవస్థ
* విధివిధానాలు జారీ చేసిన ప్రభుత్వం

**శ్రీకాకుళం, డిసెంబర్13 (వార్త):** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త బియ్యం కార్డుల జారీ విధానం సులభతరం చేసింది. ఇప్పటికే రేషన్ లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తోంది. గతంలో ఉన్న రేషన్ వాహనాల స్థానంలో తిరిగి రేషన్ షాపులను ప్రారంభించింది. అదే విధంగా రేషన్ షాపులను విలేజ్ మాల్స్‌గా కొన్ని ప్రాంతాల్లో నిర్వహించేందుకు కసరత్తు చేస్తోంది. అదే విధంగా కొత్త బియ్యం కార్డుల మంజూరు విషయంలో ప్రభుత్వం తాజాగా కీలక ఆదేశాలు ఇచ్చింది. దీని ద్వారా కొత్త కార్డుల జారీ విధివిధానాలు ఖరారు చేసింది. కొత్త బియ్యం కార్డుల జారీ విధానంపై ప్రభుత్వం తాజా నిర్ణయం తీసుకుంది. ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునేలా సచివాలయాల్లో కొత్త వ్యవస్థను తీసుకొచ్చారు. డిజిటల్ సహాయకులకు ఆయా బాధ్యతలు అప్పగించారు. అదే విధంగా కార్డుల్లో మార్పులు చేర్పులకు అవకాశం కల్పిస్తోంది. ఇందు కోసం భార్యాభర్తల ఇద్దరి ఆధార్, భర్త పాత బియ్యం కార్డు, పెళ్లి ధ్రువీకరణ పత్రం తీసుకుని సచివాలయానికి వెళ్తే ప్రభుత్వ వెబ్‌సైట్‌లో మ్యారేజీ స్ప్లిట్ ఆప్షన్‌లో నమోదు చేస్తారు. వారికో నంబరు కేటాయించి దాని ఆధారంగా ఈకేవైసీ చేస్తారు. తర్వాత వీఆర్వో, తహసీల్దారు పరిశీలనకు పంపుతారు. అక్కడి నుంచి అనుమతి పొందగానే కార్డు మంజూరు చేస్తారు. ఇక.. పిల్లల ఆధార్, జనన ధ్రువీకరణ పత్రాలు, తల్లిదండ్రుల బియ్యం కార్డు వివరాలు నమోదు చేసి వీఆర్వో, తహసీల్దారు పరిశీలనకు పంపుతారు. వారు అనుమతించగానే కార్డులో పేర్లు చేర్చే విధంగా కార్యాచరణ ఖరారు చేసారు. సచివాలయాల్లోనే రేషన్ సేవలను అందుబాటులోకి తీసుకురావాలని డిసైడ్ చేశారు. కార్డులో చిరునామా మార్పులకు అవకాశం కల్పిస్తున్నారు. అర్హులైన లబ్ధిదారులు గ్రామ, వార్డు సచివాలయాలు, వీఆర్వోలను సంప్రదించాల్సి ఉంటుంది. జనవరి నుంచి జూన్ వరకు దరఖాస్తు చేసుకున్న వారికి జులైలో జులై నుంచి డిసెంబరు వరకు దరఖాస్తు చేసుకున్న వారికి జనవరిలో కొత్త బియ్యం కార్డులు అందజేయనున్నారు. ఇప్పటికే రేషన్ సరకులు అందించడానికి స్మార్ట్ రేషన్ కార్డులు ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. తద్వారా పేదలకు చౌక దుకాణాల సరకులు అందిస్తోంది. స్మార్ట్ రేషన్ కార్డులను రూపొందించింది. వాటిని లబ్ధిదారులకు ఆగస్టు నుంచే పంపిణీకి శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా ఆయా గ్రామ, వార్డు సచివాలయాలకు పంపిణీ చేసింది. వృద్ధులు, దివ్యాంగుల ఇళ్లకు వద్దకు వెళ్లి ఇచ్చేలా ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. ప్రభుత్వం ఈనెల 15 నాటికి పంపిణీ ప్రక్రియ పూర్తి చేయాలని తాజాగా ఆదేశాలిచ్చింది.

### ఇండిగో బాధితులకు
## బంపర్ ఆఫర్

* ప్రయాణికులకు రీఫండ్ ఇచ్చిన యాజమాన్యం
* మరో పదివేలు రూపాయల ట్రావెల్ వోచర్లు
* 12 నెలల్లో వాడుకునే అవకాశం

**విశాఖపట్నం, డిసెంబర్ 13 (వార్త):** ఇండిగో సంస్థలో తలెత్తిన సంక్షోభం నేపథ్యంలో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఇందులో కొందరు సాధారణ ఇబ్బందులు పడగా.. మరికొందరు మాత్రం తీవ్ర ఇబ్బందులపాలయ్యారు. దేశంలో అతిపెద్ద ప్రైవేట్ ఎయిర్ లైన్స్ అయిన ఇండిగో సంస్థలో తలెత్తిన సంక్షోభం కారణంగా వారం రోజుల పాటు ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారు. దీన్ని సరిచేసేందుకు ఇండిగో ఎన్ని ప్రయత్నాలు చేసినా సాధ్యం కాలేదు. ఆ తర్వాత క్రమంగా అదే సద్దుమణిగింది. దీంతో తిరిగి ఇండిగో విమానాలు ఎగురుతున్నాయి. ఈ నేపథ్యంలో తీవ్ర విమర్శలు ఎదుర్కొన్న ఇండిగో సంస్థ తమ ప్రయాణికులకు ఇప్పటికే రిఫండ్స్ ఇచ్చింది. దీనికి అదనంగా మరో ఆఫర్ ఇస్తోంది. ఇండిగో సంస్థలో తలెత్తిన సంక్షోభం నేపథ్యంలో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. ఇందులో కొందరు సాధారణ ఇబ్బందులు పడగా.. మరికొందరు మాత్రం తీవ్ర ఇబ్బందులపాలయ్యారు. దీంతో తీవ్రంగా ఇబ్బందులు పడ్డ ప్రయాణికులకు ఊరటనిచ్చేలా ఇండిగో తాజాగా ఓ నిర్ణయం తీసుకుంది. విమానాల రద్దుతో తీవ్రంగా ప్రభావితమైన ప్రయాణికులకు అదనంగా రూ.10,000 ట్రావెల్ వోచర్లను జారీ చేయనున్నట్లు ప్రకటించింది. అయితే ఈ వోచర్లు డిసెంబర్ 3-5 మధ్య ప్రయాణించిన వారికి మాత్రమే వర్తిస్తాయి. అవి ప్రభుత్వం తరఫున ఇచ్చే తప్పనిసరి పరిహారానికి అదనమని ఇండిగో స్పష్టం చేసింది. రూ.10,000 విలువైన ట్రావెల్ వోచర్లను రాబోయే 12 నెలల పాటు ఏ ఇండిగో ప్రయాణానికైనా ఉపయోగించుకోవచ్చని సంస్థ తెలిపింది. తమ కస్టమర్‌లలో కొందరు గంటల తరబడి ఎయిర్‌పోర్టులలో చిక్కుకుపోయారని అంగీకరించిన ఇండిగో.. అందుకు పరిహారంగా ఈ ఓచర్లు అందిస్తామని తెలిపింది. అయితే ఇండిగో ఇలా తీవ్రంగా ప్రభావితమైన వారిని ఎలా గుర్తిస్తుందో ఇంకా వెల్లడించలేదు. ఈ సంక్షోభం సంస్థకు పెద్ద సవాలుగా మారింది. దీంతో ప్రయాణికులు చేజారిపోకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. 24 గంటలలోపు రద్దయిన విమానాలకు బ్లాక్ టైమ్ ఆధారంగా రూ.5,000 నుండి రూ.10,000 వరకు పరిహారం అందిస్తామని ఇండిగో ప్రకటించింది. విమానం పార్కింగ్ నుండి బయలుదేరి ఆపరేషన్‌లో ఉన్న సమయాన్నే బ్లాక్ టైమ్ అంటారు. ఇది విమాన సమయబద్ధతకు కీలకంగా భావిస్తారు.

Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546